విశాలాంధ్ర
ప్రకాశం
బాపట్ల
శనివారం 18 జనవరి 2025 8 పేజీలు

తిరుగు ప్రయాణం

- పల్లెల నుంచి పట్టణాలకు జనాలు..
- బస్టాండ్, రైల్వేస్టేషన్లు కిటకిట
- అవసరాన్ని సొమ్ము చేసుకుంటున్న ప్రైవేటు ట్రావెల్స్ యజమానులు
- హైదరాబాదు, బెంగుళూరుకు ఛార్జీలు డబుల్

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : భోగి, సంక్రాంతి, కనుమ పండుగలకు సొంతూరుకు వచ్చిన ఉద్యోగస్తులు, వ్యాపార, వివిధ వృత్తుల వారు తిరిగి ప్రయాణమయ్యారు. ఎప్పుడా ఎప్పుడా అని ఎదురు చూసి స్వగ్రామాలకు వచ్చి మూడు రోజుల పాటు సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో కలిసి మెలిసి బంధువులు, స్నేహితులతో ఆనందంగా గడిపిన వారంతా వారివారి ఊర్లకు తిరిగి ప్రయాణమవుతున్నారు. దీంతో ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు జనంతో కిక్కిరిసిపోతున్నాయి. హైదరాబాదు, చెన్నై, విశాఖపట్నం, బెంగుళూరు లాంటి ప్రాంతాల్లో ఉద్యోగాలతో పాటు వివిధ పనులతో అక్కడే ఉంటున్న వారంతా భోగి పండుగకు ముందురోజు నుంచి వందలాది మంది స్వగ్రామాలకు తరలివచ్చారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను అందరితో కలిసి జరుపుకున్నారు. తెలుగు ప్రజలకు అతిపెద్ద పండుగగా సంక్రాంతి పండుగను బాగా చేసుకుంటారు. ఈ పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులందరూ ఒక చోటకు చేరి ప్రేమానురాగాలకు ప్రతీకగా అందరూ కలిసి సంతోషంగా మూడు రోజుల పాటు జరుపుకున్నారు. పాత మిత్రులతో గెట్ టు గెదర్ లాగా కలిసి యోగ క్షేమాలు తెలుసుకొని పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఇక వారివారి వృత్తుల్లో నిమగ్నమయ్యేందుకు పల్లెటూరు నుంచి తిరిగి ప్రయాణమయ్యారు. దీంతో ఆర్టీసీ బస్సులు, రైల్వేస్టేషన్లు కిక్కిరిసాయి. ఆర్టీసీ, రైళ్లలో రిజర్వేషన్లు వారం రోజుల పాటు ముందుగా అడ్వాన్స్ బుకింగ్ కావడంతో కొంతమంది వెంటనే వెళ్లేవారు ప్రైవేటు ట్రావెల్స్‌ను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో హైదరాబాదు, బెంగుళూరు లాంటి ప్రాంతాలకు గతంలో ఉన్న ఛార్జీలకు కన్న రెట్టింపు స్థాయిలో టిక్కెట్ ధరలను పెంచి ప్రయాణీకుల నుంచి సొమ్ము చేసుకుంటున్నారు. ఆర్టీసీవారు సంక్రాంతి సందర్భంగా ఒంగోలు, దర్శి, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు డిపోల నుంచి ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేసినప్పటికీ సరిపోవడం మిగతా 2 లో ...

అమిత్ షా గో బ్యాక్

- కేంద్ర మంత్రివర్గం నుండి వైదొలగాలి
- 19న వ్యతిరేకిస్తూ నిరసనలు
- జయప్రదం చేయాలని వామపక్ష నాయకుల పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు : పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఈనెల 19వ తేదీన విజయవాడ రాకను వ్యతిరేకిస్తూ జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని వామపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. వామపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ దేశంలో బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి బదులుగా ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని అమలు చేసే దిశగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ధ్వజమెత్తారు. అందులో భాగంగానే కేంద్ర హోంశాఖ మంత్రి ప్రణాళిక అబద్ధంగా అమిత్ షాపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్‌ని అవమానించడం మిగతా 2 లో ...

ఆదివాసీల అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి : కలెక్టర్ 2 లో..

కష్టజీవులపై కనికరం చూపని పాలకులు

- పామర్తి గ్రామాన్ని పట్టించుకోని అధికార యంత్రాంగం
- ఎన్నికల హామీలు నెరవేర్చలేని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు
- బడుగు జీవులకు ప్రభుత్వ పథకాలకు అందని వైనం
- పామర్తి ప్రజలకు పథకాలు అందించేంత వరకు పోరు
- సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : కష్టజీవులపై పాలకులకు అధికార యంత్రాంగానికి కనికరం ఉండటం లేదని బడుగు జీవుల జీవన స్థితిగతుల్లో మార్పులు తీసుకురావటంలో ప్రభుత్వం పాలకులు పట్టించుకోవటం లేదని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ విమర్శించారు. రేపల్లె నియోజకవర్గంలోని నిజాంపట్నం మండలం పామర్తి గ్రామంలో సీపీఐ బాపట్ల జిల్లా సమితి శుక్రవారం సందర్శించి గ్రామస్తులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సింగరకొండ మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు మేము ఎస్సీల కోసం, ఎస్టీల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం, కష్టజీవులు కోసం పనిచేస్తామని ఇచ్చిన హామీలు నెరవేర్చలేని స్థితిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తరువాత వెనుకబడిన మిగతా 2 లో ...

గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహిద్దాం

కలెక్టర్ వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జె.వెంకట మురళి చెప్పారు. 76వ గణతంత్ర దినోత్సవం నిర్వహణపై జిల్లా అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో ప్రత్యేక సమావేశం జరిగింది. గణతంత్ర దినోత్సవం కొరకు పోలీస్ కవాతు మైదానాన్ని సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పోలీస్ కవాతు నిర్వహించేలా పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్‌సిసి క్యాడెట్లు, స్కౌట్స్ విద్యార్థుల ప్రదర్శన నిర్వహణ పోలీసులు పర్యవేక్షించాలన్నారు. వేడుకలు జరిగే మైదానాన్ని సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. ముఖ్యంగా వేదిక అలంకరణ ఆర్డీఓ పర్యవేక్షించాలన్నారు. వేడుకలు జరిగే మైదాన ప్రాంతం పరిశుభ్రంగా ఉంచే బాధ్యత మున్సిపల్ కమిషనర్‌దేనని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేలా స్టాల్స్ సిద్ధం చేయాలన్నారు. 11 ప్రభుత్వ శాఖలకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. అభివృద్ధిని చాటి చెప్పేలా 14 శాఖలకు సంబంధించిన శకటాల ప్రదర్శన ఉండాలన్నారు. వేడుకల నేపథ్యంలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. వేడుకలు ఘనంగా నిర్వహించడానికి ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు, లేదా వారి కుటుంబ సభ్యులు ఉంటే వేడుకలకు ఘనంగా ఆహ్వానించాలన్నారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలన్నారు. వేడుకలలో పాల్గొన్న వారికి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాల నివారణకు అగ్నిమాపక వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వైద్య శిబిరం ఏర్పాటు చేయాలన్నారు. అలాగే తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు.

అతిథులకు గ్యాలరీలు ఏర్పాటు చేసి ఘనంగా ఆహ్వానించాలన్నారు. జిల్లా అభివృద్ధిలో విశేషసేవలు అందించిన ఉద్యోగులకు ఉత్తమ పరిష్కారాలు అందించాలన్నారు. ఎంపిక ప్రక్రియ శరవేగంగా చేపట్టాలన్నారు. రాజభవన్‌లో జరిగే వేడుకలలో పరిష్కారాలు అందించడానికి సామాజిక సేవలు, పర్యావరణ పరిరక్షణ కొరకు విశేషంగా కృషి చేస్తున్న వారిని ఎంపిక చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, అదనపు ఎస్పి విఠలేశ్వర్‌రావు, జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు.

బీచ్‌లో గల్లంతైన పవన్ మృతదేహం లభ్యం

3లో

తెలుగు వారి ఖ్యాతిని చాటిన ఎన్టీఆర్
ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు 8లో

కంది పంటకు మద్దతు ధర కల్పించాలి

ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కంది పంటకు మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవీవీ ప్రసాద్ కోరారు. శుక్రవారం మండల కేంద్రమైన కొనకనమిట్లలో కంది, బొబ్బర్లు పంటలను రైతు సంఘం సభ్యులతో కలిసి పరిశీలించారు. ఎకరానికి క్వింటాకు పైగా కూడా దిగుబడి వచ్చే అవకాశం లేదని, బాగా పండితే నాలుగు క్వింటాళ్లు దిగుబడి వచ్చేవని రైతులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. తుఫాను ప్రభావం వల్ల సగానికి పైగా పూత రాలిపోయిందని ఈ ప్రాంతంలో పొగాకు, పత్తి, బార్లీ పొగాకు బొబ్బర్లు సాగు చేశారని, బొబ్బర్లు మినుపంటలు కూడా సగానికి పైగా దెబ్బతిన్నాయని రైతులు ఆందోళన గురవుతున్నారన్నారు. ప్రభుత్వము ఈ ఏడాది పెట్టుబడి సాయం కూడా అందించలేదని పేర్కొన్నారు. ఈయనతో పాటు ఏపీ రైతు సంఘం మార్కాపురం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పీవీ కొండయ్య, అధ్యక్షులు సిగినం వెంకటేశ్వర్లు నాయకులు సిహెచ్ పెద్ద పెద్ద సిద్ధయ్య, కిష్టయ్య తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

వేములపాడులో మెగా క్రికెట్ టోర్నమెంట్

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని వేములపాడు గ్రామంలో నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు జరిగిన టోర్నమెంట్ లో ఫైనల్స్ కి విచ్చేసిన ముఖ్యఅతిధి మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని టోర్నమెంటులో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అలానే మొదటి బహుమతి దాత టీడీపీ నాయకులు ముక్కు వెంకటేశ్వరరెడ్డి 15,000/- రూపాయలని నారాయపల్లి జట్టు మొదటి బహుమతిని దక్కించుకుంది.రెండవ బహుమతి దాత గాయం కాసులు 10,016/- రూపాయలు,మూడోవ బహుమతి దాత సర్పంచ్ మల్లెల తిరుపతయ్య 5116/- రూపాయలు,నాలుగో బహుమతి దాత గుంటక సుబ్బారెడ్డి 5116/- రూపాయలను అందజేశారు. ఈ బహుమతులను మండల అధ్యక్షులు తిరుపతిరెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి మరియు శారీరక దారుడ్యానికి దోహద పడతాయని తెలిపారు.అలానే ఆటల్లో గెలుపు ఓటములు సహజమని అందరు క్రీడా స్ఫూర్తితో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గాయం రామిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య,పెంచికల రామకృష్ణ,చెక్కా హనుమంతరావు, కొడిదెల వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

అమిత్ షా గో బ్యాక్

(మొదటిపేజీ తరువాయి)

అంటే రాజ్యాంగాన్ని అవమానించడమేనన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పాలనలో తమ వైఫల్యాండ్లను కప్పపుచ్చుకునేందుకు కులాల మధ్య, మతాల మధ్య విద్వేషాలు రేపుతోందన్నారు. రాష్ట్రానికి అమిత్ షా రాగలరు నిరసిస్తూ ఈ నెల 19న వామపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో ప్రజలు విరుగుగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మీడియా సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, ఆర్ వెంకట్రావ్, ఒంగోలు నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్కె మాబు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు చిట్టి పాటి వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకురాలు లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీల అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-ఒంగోలు : గిరిజనుల అభివృద్ధే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పీఎం జన్ మన్) పథకాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో కలెక్టర్ తమీమ్ అన్సారియా, పిఎం జన్ మన్ కార్యక్రమం అమలుపై గృహనిర్మాణం, పంచాయితీరాజ్, ఎపిసిపిడిసిఎల్, వైద్యారోగ్యం, విద్య, గ్రామీణ నీటి సరఫరా, బిఎస్ఎన్ఎల్, స్త్రీశిశు సంక్షేమం శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించి, కార్యక్రమం అమలులో భాగంగా ఆయా శాఖలు చేపట్టిన ప్రతిపాదనలపై శాఖల వారిగా సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజనుల అభివృద్ధే లక్ష్యంతో గిరిజనులు, చెంచులు నివసిస్తున్న హాబిటేషనల్లో సురక్షితమైన గృహాలు, స్వచ్ఛమైన తాగునీరు, మెరుగైన ఆరోగ్య సంరక్షణ, విద్య, పోషకాహారం, రహదారి మరియు టెలికమ్యూనికేషన్స్ కనెక్టివిటీ, అలాగే స్థిరమైన జీవనోపాధికి అవకాశాలతో వివిధ శాఖలకు సంబంధించిన 11 ఇండికేటర్స్ ను కేంద్ర ప్రభుత్వం ఈ పథకం కింద నిర్దేశించడం జరిగిందన్నారు. ఆ ఇండికేటర్స్ కింద మంజూరైన పనులను సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించుకొంటూ, గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. ఈ పథకం కింద చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేసేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్, ఐటిడిఎ పిఓను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎఫ్ఓ సందీప్ కృపాకర్, ఐటిడిఎ పిఓ వెంకట శివ ప్రసాద్, పిడి హౌసింగ్ శ్రీనివాస ప్రసాద్, ఐసిడిఎస్ పిడి హేన సుజన, జిల్లా విద్యా శాఖాధికారి కిరణ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, పశు సంవర్ధక శాఖ జేడి డా. బేబి రాణి, వ్యవసాయ శాఖ జెడి శ్రీనివాస రావు, సీపీడీసీఎల్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకర రావు, జిల్లా పర్యాటక శాఖ అధికారి బెన్హర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నవోదయ ప్రవేశ పరీక్ష

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జవహర్ నవోదయ విద్యాలయం 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి 6వ తరగతి ప్రవేశ పరీక్షను శనివారం నిర్వహిస్తున్నట్లు పరీక్షా కేంద్రం ఛీఫ్ టి.శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షను సమర్థవంతంగా నిర్వహించడానికి ఇన్విజిలేటర్లకు పరీక్షకు సంబంధించిన సలహాలు, సూచనలను ఇచ్చారు. పరీక్ష నిర్వహణకు సంబంధించిన అన్ని పనులు పూర్తి చేశామన్నారు. ఈ పరీక్షా కేంద్రంలో 240 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు సెంటర్ లెవెల్ అబ్జర్వ్ ర్ డాక్టర్ మెుర్రి. పిచ్చయ్య తెలిపారు. పరీక్షకు హాజరౌతున్న విద్యార్థులు తమ హాల్ టికెట్స్‌తో పాటు ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీని తీసుకోని పరీక్ష కేంద్రానికి 10.30 గంటలకు చేరుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఓ.ఎం.ఆర్‌ను బ్లూ లేదా బ్లాక్ పెన్‌తో బబుల్స్ చేయవలసి ఉంటుందన్నారు.

రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు :

రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం చదలవాడ ఎస్ సి కాలనీ వద్ద జరిగింది. వివరాల మేరకు మండలంలోని ఓమ్మెవరం గ్రామానికి చెందిన తండ్రి కొడుకులు అల్లంనేని ప్రతాప్ (64)కుమారుడు చంద్రాఆదిత్య ద్విచక్రవాహనంపై ఒంగోలు వెళ్ళుచుండగా చదలవాడ ఎస్ సి కాలనీ వద్దకు వచ్చేసరికి చదలవాడ గ్రామానికి చెందిన అలవలపాటి శ్రీనివాసరావు, దేవరం పల్లి వేణు ఇరువురు ద్విచక్రవాహనంపై ముందు వెళుతూ ఒక్కసారిగా ఎటువంటి సూచనలు చూపకుండా కాలనీ వైపు తిప్పడంతో వెనక వస్తున్న తండ్రి కొడకులు ఆ వాహనంకు తగిలి క్రిందపడి పోవడంతో ప్రతాప్‌కు తలకు బలమైన గాయాలైనాయి. దాంతో ఆస్పత్రికి తీసుకువెళ్ళుచుండగా మద్యలో ప్రాణాలు కోల్పోయారు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ బి శ్రీకాంత్ సంఘటనా స్థలానికి వెళ్ళి ప్రమాదవివరాలు తెలుసుకొని కేసు నమోదు చేసారు. మృతదేహన్ని పోస్ట్ మార్టంకు ఒంగోలు తరలించారు. చంద్రా ఆదిత్యకు తల్లి లేదు 7నెలల క్రితం నాయనమ్మ చనిపోయింది. తిరిగి ప్రస్తుతం తండ్రి చనిపోవడంతో అనాదగా మిగాలాడు. మద్రాసులో బిటెక్ చదువుతున్నాడు.

తిరుగు ప్రయాణం

(మొదటిపేజీ తరువాయి)

లేదు. రైళ్లలో ముందుగానే రిజర్వేషన్లు బుక్ చేసుకున్నారు. దీంతో సంక్రాంతి పండుగ సందర్భంగా పల్లెటూర్లకు వచ్చిన వారు తిరిగి ప్రయాణమయ్యేందుకు ప్రైవేటు ట్రావెల్స్‌ను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రయాణీకుల అవసరాన్ని అవకాశాన్ని ప్రైవేటు ట్రావెల్స్ యజమానులు సొమ్ము చేసుకుంటూ హైదరాబాదుకు రూ.1500 నుంచి 2 వేల వరకు టిక్కెట్‌ను విక్రయిస్తున్నారు. మరికొన్ని ట్రావెల్స్ అయితే రూ.2500 పైనే టిక్కెట్ ధర ఉంది. ఇక బెంగుళూరు, విశాఖపట్నం, చెన్నై వంటి ప్రాంతాలకు రిజర్వేషన్లు లేకపోవడంతో ప్రైవేటు ట్రావెల్స్‌ను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రైవేటు ట్రావెల్స్ టిక్కెట్‌ల నియంత్రణలో ఆర్టీఓ ఆఫీసర్లు కూడా పట్టీ పట్టనట్లు వ్యవహరించడంతో ధరలు అమాంతంగా పెంచేశారు. ఆ రేట్లకు భయపడి కొంతమంది తమ ప్రయాణాలను కూడా వాయిదా వేసుకుంటున్నట్లు తెలుస్తుంది. మొత్తం మీద సంక్రాంతి పండుగను ఆస్వాదించి సొంత ఊర్లకు తిరిగివెళ్లేవారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

కష్టజీవులపై కనికరం చూపని పాలకులు

(మొదటిపేజీ తరువాయి)

వర్గాలను పక్కకి నెట్టి వేసే పరిస్థితుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని ఇలాంటి పోకడలు వీడనాడాలని పేదవారికి కష్టజీవులకు సరైన న్యాయం చెయ్యాలని న్యాయం జరిగేంత వరకు భారత కమ్యూనిస్టు పార్టీ పేదల పక్షాన పోరాడుతుందన్నారు. పామర్తి గ్రామంలో గత 40 సంవత్సరాల క్రితం సాల్వేషన్ ఆర్మీ స్వచ్ఛంద సంస్థ ఈ గ్రామంలో తుఫాను కారణంగా నిరాశ్రయులైన గ్రామస్తులకు 50 గృహాలు నిర్మించారని ఆనాటి నుంచి ఇప్పటివరకు ఎటువంటి నిర్మాణాలు జరగలేదన్నారు. తాగునీటి సౌకర్యం లేక గుంటలు ఊరే నీటితో కాలంగుడుపుతున్నారన్నారు. గ్రామస్తులకు ఉపాధి హామీ పథకం కార్డులు లేవని, గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిధి లేరని,ఆధార్ కార్డులు రేషన్ కార్డులు సరిగా లేవన్నారు. ఒక్కో ఇంటిలో రెండు మూడు కుటుంబాలు నివాసం ఉంటున్నాయన్నారు.ప్రతి చిన్న పనికి బుద్దాం కాలువ దాటి నిజాంపట్నం వెళ్లాల్సిన పరిస్థితిలో ఉన్నారని అసలు ఈ గ్రామం ఉందని రేపల్లె నియోజకవర్గ ప్రజలకు 90 శాతం మందికి తెలియదనటంలో అతిశయోక్తి లేదన్నారు. బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం పెదపులుగు వారిపాలెంకి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్నా గ్రామం ఎక్కడో ఏజెన్సీ ప్రాంతాల్లో ఉమ్మడి గుంటూరు ప్రకాశం జిల్లాలో నల్లమడ అడవిలో ఉన్న గ్రామాల పరిస్థితి లాగా గిరిజనులు ఇక్కడ ఉన్న ఎస్టీలు దూరంగా నెట్టు వెయపడుతున్నారన్నారు. ప్రభుత్వాలు వీరిని గుర్తించి 46 ఇళ్ళలో 80 కుటుంబాలు నివసిస్తున్నాయని ప్రతి ఒక్క కుటుంబానికి పక్క ఇల్లు కట్టించాలని అర్హులైన ప్రతి ఒక్కరికి ఉపాధి గుర్తింపు కార్డును జారీ చేయాలన్నారు. అలాగే గత 20 సంవత్సరాలు క్రిందట ఏర్పాటు చేసిన మంచినీటి శుద్ధి కర్మాగారం చెడిపోయి ఉందని వెంటనే మరమ్మత్తులు చేసి నీటి సౌకర్యం కల్పించాలన్నారు.రవాణా సౌకర్యం సీసీ రోడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా సిపిఐసమితి కార్యవర్గ సభ్యులు సీనియర్ నాయకులు జెల్డి భాగ్యశ్రీధర్, బాపట్ల పట్టణ కార్యదర్శి మామిడి బత్తుల అశోక్, బికెయంయు నాయకుడు సన్నమూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బీచ్‌లో గల్లంతైన పవన్ మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-సింగరాయకొండ : పాకల సముద్ర తీరంలో అలల ఉధృతి దాటికి సింగరాయకొండ మండల పరిధిలోని శ్రీనగర్ కాలనీకి చెందిన తమ్మిశెట్టి పవన్ (22)గురువారం గల్లంతతై మరుసటి శుక్రవారం నాడు చెల్లెమ్మపాలెం సముద్రం ఒడ్డున మృతదేహం లభ్యం అయినట్లు సీఐ హజరత్తయ్య వెల్లడించారు. సింగరాయకొండ పంచాయితీ పరిధిలోని శ్రీనగర్ కాలనీకి చెందిన తమ్మిశెట్టి పవన్ (22) నెలరోజుల క్రితమే తెలంగాణ రాష్ట్రం వరంగల్‌లో అమెజాన్ కంపెనీలో డెలివరీ బాయ్‌గా ఉద్యోగం చేస్తుంటాడు. తొలి జీతం తీసుకొని సంక్రాంతి పండుగ కోసం తన స్వగ్రామం వచ్చాడు. శుక్రవారం తిరిగి వెళ్ళటానికి రిజర్వేషన్ కూడా చేయించుకుని ఉన్నాడు. ఈ తరుణంలో గురువారం తన స్నేహితులు రవితేజ, రాజేష్ తో కలిసి సరదాగా గడపటానికి పాకల తీరానికి వెళ్ళాడు అక్కడ స్నేహితులతో ఉల్లాసంగా సముద్రంలో ఈతకి వెళ్ళిన క్రమంలో రాకాసి అలల ఉధృతికి సముద్రంలో గల్లంతయ్యాడు. మరుసటి రోజు ఉదయం వరకు ఆచూకీ తెలియని నేపథ్యంలో మంత్రి స్వామి, ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు సింగరాయకొండ సిఐ హజరతయ్య ఆధ్వర్యంలో మెరైన్ పోలీస్ సిబ్బంది మత్స్యకారులు శుక్రవారం సముద్రంలో ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. మధ్యాహ్నం సమయంలో చెల్లెమ్మ గారి పాలెం సముద్రం ఒడ్డున పవన్ మృతదేహం లభ్యమైన క్రమంలో తల్లిదండ్రులు బంధువులు శోకసముద్రంలో కన్నీరు మున్నీరయ్యారు. అనంతరం ఎస్ఐ మహేంద్ర కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఒంగోలు రిమ్స్‌కు తరలించడం జరిగింది.

బైకు అదుపు తప్పి వ్యక్తికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-దొనకొండ: వేగంగా వెళ్తున్న బైకు అదుపు తప్పి వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం జరిగింది. 108 సిబ్బంది తెలిపిన వివరాలు...మండలంలోని కలివెలపల్లి గ్రామానికి చెందిన ఎస్.యోనా తన గ్రామం నుండి సంగాపురం వైపు వెళ

్తుండగా బైకు అదుపుతప్పి ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో యోనా ఎడమ కాలు విరగటంతో సమాచారం అందుకున్న 108 సిబ్బంది టెక్నీషియన్ వెలుగొండయ్య, పైలట్ వెంకటేశ్వర్లు సంఘటనా స్థలం చేరుకుని ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన వైద్యం నిమిత్తం మార్కాపురం ప్రవేటు వైద్యశాలకు తరలించారు. ఓఈ రాజేంద్రప్రసాద్, డీయం విజయకుమార్ 108 సిబ్బందిని అభినందించారు.

ఆటో వెనుక డోర్ ఓపెన్ చేయొద్దు

విశాలాంధ్ర- హనుమంతునిపాడు : ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గ పరిధిలోని ఉన్న హెచ్ఎంపాడు మండలంలోని ఆటో డ్రైవర్లకు ఆటోకు వెనుక డోర్‌ను ఓపెన్ చెయ్యకూడదని హనుమంతునిపాడు మండలం ఎస్సై కె. మాధవరావు ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై ఆటో డ్రైవర్లతో మాట్లాడుతూ ఒకవేళ వెనుక డోర్‌ను ఓపెన్ చేసినా లేక ఆటో వెనుక డోర్ మీద ప్రయాణికులు ప్రయాణం చేసిన ఆ ఆటోకు 500/- రూపాయలు జారిమానా విధించబడుతుందన్నారు. అలానే ఈ సందర్భంగా ఆ ఆటో యొక్క యజమాని తో కలిసి ఆటోను వెల్డింగ్ షాప్ దగ్గరికి తీసుకుని వెళ్లి ఎస్సై మాధవరావు దగ్గర ఉండి ఆ ఆటో డోర్‌ను క్లోజ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులు పేర్లను నమోదు చేయించుకోవాలి

విశాలాంధ్ర-దొనకొండ: పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతు తమ పేరును నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎన్.లక్ష్మీనారాయణ తెలిపారు. మండలంలోని ఇండ్లచెరువు, మంగినపూడి గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, రాయితీలు పొందేందుకుగాను ప్రతి రైతుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను కేటాయించటం జరుగుతుందని, ఇందుకుగాను తమ పేర్లు రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేయించుకోవాలన్నారు. భూమి గల రైతు, కౌలు రైతు, వ్యవసాయ కూలీ, వ్యవసాయ ఆధారిత వృత్తులపై జీవించేవారు. ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్, మొబైల్ నంబర్‌తో సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది విన్నీబాబు, రాధిక, ఆయా గ్రామ రైతులున్నారు.

కంది పంట వివరాలు నమోదు చేయించుకోవాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : రైతులు సాగుచేసిన కంది పంటలు వివరాలు నమోదు చేయించుకోవాలని దర్శి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు కె.బాలాజీ నాయక్ కోరారు. మండలంలోని శంకరాపురం, నూజిలపల్లి గ్రామంలో శుక్రవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మండలంలో కంది సాగు చేసినటువంటి రైతులు అందరూ తమ పంటల వివరాలను మీ గ్రామాల్లో గల రైతు సేవా కేంద్రాలకు వెళ్లి గ్రామ వ్యవసాయ సహాయకులను కలిసి కంది పంట వివరాలు నమోదు చేయించుకోవాలని కోరారు. కంది కోత దిగుబడి వివరాలను నమోదు చేయించుకోవాలని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం త్వరలో రైతులకు ఐడి కార్డులు జారీ చేయబోతున్నారని, వీటిని కూడా నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫారూఖ్, ఏఈఓ వేమూరి శ్రీ కీర్తి, వీఏఏ వై.కృష్ణారెడ్డి, టి.వీరాంజమ్మ, గజ్జె ప్రదీప్, ఎంపీఈఓ అబ్దుల్ రజాక్, రైతులు పాల్గొన్నారు.

నేడు ఎన్టీఆర్ వర్ధంతి విజయవంతం చేయండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు నందమూరి తారక రామారావు వర్ధంతిని విజయవంతం చేయాలని టిడిపి మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. 18వ తేదీ అనగా శనివారం ఉదయం 10:30 గంటలకు వెలిగండ్ల లోని ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరుగుతుందని మండలంలోని 21 పంచాయతీల్లో అధ్యక్ష కార్యవర్గ,క్లస్టర్ ఇన్చార్జులు నాయకులు, మహిళలు కార్యకర్తలు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని వారు శుక్రవారం కోరారు.

నల్లగుంట్ల, కొమరోలులో 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని నల్లగుంట్ల, కొమరోలు గ్రామాలలో మండల వ్యవసాయాధికారి కె.రాజశ్రీ ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ రబీ 2024-25కి సంబంధించి ఈ-పంట నమోదు కార్యక్రమం జరుగుతుంది. కావున రైతులు అందరూ తప్పనిసరిగా రబీ సీజన్లో వేసిన ప్రతి ఒక్క పంటను నమోదు చేయించుకోవాలని తెలిపారు. గ్రామ సభ అనంతరం శనగ పంటను పరిశీలించి, చీడ పీడలు మరియు వాటి నివారణ చర్యలు రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కె.శ్రీనివాస రెడ్డి, బి.నాన్సీ ఆర్నాల్డ్, రైతులు పాల్గొన్నారు.

పంటలలో సస్యరక్షణ చర్యలు

విశాలాంధ్ర-వెలిగండ్ల : వరి కంది అలసంద పంటలలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారి రంగాకృష్ణ రైతులను కోరారు. శుక్రవారం మండలంలోని పులి కుంట్ల గన్నవరం గ్రామాలలో పొలం పిలుస్తుంది నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతులు పండిస్తున్న పంటలలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. కంది పంట నందు మారుకా మచ్చల పురుగు ఆశించినప్పుడు పూత, పిందె, కాయలను గూడుగా చేసుకొని లోపలే ఉంటూ విత్తనాలను తింటు డొల్ల చేస్తుందని అన్నారు. కంది పంటలో కాయ ఈగ ఆశించినప్పుడు బయటికి కనిపించకుండా తల్లి పురుగు లేత పిందె కాయపై గుడ్లు పెడుతుంది. పిల్ల పురుగు కాయ రంధ్రం చేసుకుని లోపల ఉండి గింజలను తినేస్తాయి కనుక రైతులు నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. రబి సీజన్లో పొగాకు పంటకు ఈక్రాఫ్ నమోదు చేసుకోవాలని సూచించారు.

'బూచేపల్లి'ని కలిసిన వైసీపీ ఇన్‌చార్జి దద్దాల

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ శుక్రవారం ప్రకాశం జిల్లా వైసీపీ అధ్యక్షులు దరిశి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిని జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మలను తిరుపతిలో మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజక వర్గంలో వైయస్సార్ పార్టీ స్థితిగతులపై చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు పాల్గొన్నారు.

కంది మిరప పంటలు పరిశీలన

విశాలాంధ్ర-కొండపి : కొండపి మండలములోని ఇలవర, కట్టావారిపాలెం గ్రామాల్లో కొండపి మండల వ్యవసాయాధికారి డి.విజయ కుమార్ అధ్యక్షతన శుక్రవారం పొలం కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో భాగంగా కంది, మిరప పంటలను పరిశీలించడం జరిగినది. మిరప పంట నందు పైముడత నివారణకు ఫిప్రోనిల్ 80శాతం డబ్ల్యు జి40 గ్రాములు, ముడత నివారణకు డయాఫెంథియురాన్ 50 డబ్ల్యు పి 300 గ్రాములు లేదా పోలిస్ అనే మందు 40 గ్రాములు ఎకరానికి పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమములో వ్యవసాయ విస్తరణ అధికారి కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీనివాసరావు, వెంకట నారాయణ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, Daka Padmavathy (Old Name), W/o. Daka Anji Reddy, residing at # Flat No.203, Vani Residency, Mangamuru Road, Near Anjaneya Swamy Temple, Ongole, Prakasam Dist., Andhra Pradesh. I have changed my name to **Daka Padmavathi (New Name).** Hence forth I will be known as **DAKA PADMAVATHI**

పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించొద్దు

ఎర్రగొండపాలెం సీఐ ప్రభాకర్

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం. మండల కేంద్రమైన దోర్నాల్లో వైపాలెం సీఐ ప్రభాకర్ రావు, మరియు దోర్నాల ఎస్ఐ వి మహేష్ ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఎర్రగొండపాలెం సిఐ మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్ ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ఆటో డ్రైవర్లు ఆటోలో పరిమితికి మించి ఆటోలో జనాన్ని ఎక్కించుకోకూడదని సూచించారు. ఆటోలో పరిమితికి మించి ఎక్కించరాదని, తెలియజేశారు. రోడ్డు వెంబడి ఎక్కడంటే అక్కడ ఆటోలు పార్క్ చేసిట్రాఫిక్ ఇబ్బంది గురి చేయొద్దని తెలియజేశారు. అలా చేస్తే ఆటోలకు పెనాల్టీలు విధిస్తామనిహెచ్చరించారు. ఆటోల ధ్రువీకరణ పత్రాలు ఉండాలని తెలియజేశారు.

ట్రాఫిక్ నియంత్రణకి సహకరించండి

ఎస్సై ప్రేమ్ కుమార్

విశాలాంధ్ర-కొండపి : జిల్లా ఎస్పీ ఆదేశాలతో స్పెషల్ డ్రైవ్ ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా కొండేపిలోని ఆటో డ్రైవర్లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. సీఐ సోమశేఖర్, ఎస్సై ప్రేమ్ కుమార్లు ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. పరిమితికి మించి ఆటోలో జనాన్ని ఎక్కించుకోకూడదని సూచించారు. ఆటో వెనుక సైడు చెక్క మీద జనాలు కూర్చొని ఇవ్వకుండా సీట్ల వరకే పరిమితంగా ఎక్కించుకోవాలని సూచించారు. రోడ్డు వెంబడి ఎక్కడంటే అక్కడ ఆటోలు పార్క్ చేసిట్రాఫిక్ ఇబ్బంది గురి చేయొద్దని, అలా చేస్తే ఆటోలకు పెనాల్టీలు విధిస్తామని సిఐ సోమశేఖర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రేమ్ కుమార్., ఏఎస్ఐ అంకారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు బాధితులకు అందజేత

విశాలాంధ్ర-సంతనూతలపాడు : సంత నూతలపాడు మండలంలోని చలప్పాలెం గ్రామానికి చెందిన కరిచేటి రమేష్ అనే బాధితుడు కి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ను సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్ ఒంగోలులోని మంగమూరు రోడ్ల గల తన కార్యాలయం నందు శుక్రవారం 2,23,429 చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలాల అధ్యక్షులు మద్దినేని హరిబాబు మండవ జయంత్ బాబు గాలి వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

టీడీపీ శాశ్వత సభ్యత్వం 'వడ్లమూడి'

విశాలాంధ్ర-ఒంగోలు : తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం పట్ల నాయకులు ఆసక్తి చూపాలని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న వేంపాడు పంచాయతీ అశోక్ నగర్ గ్రామ యువ నాయకుడు వడ్లమూడి నాగేంద్రని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ప్రత్యేకంగా అభినందించారు.

ఎమ్మెల్యేని కలిసిన దివ్యాంగులు

విశాలాంధ్ర - బేస్తవారిపేట :

గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని శుక్రవారం దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు పోలూరి వెంకటస్వామి ఆధ్వర్యంలో దివ్యాంగులు కలిశారు. ఈ సందర్భంగా తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ నియోజకవర్గంలో రూ.15 వేల రూపాయల పెన్షన్ పొందుతున్న వారు

266 మంది ఉన్నారని, వీరిలో పూర్తిగా మంచంలో ఉన్నవారికి, రెండు కాళ్లు చేతులు పని చేయని వారికి మొదటిగా ప్రాధాన్యత ఇవ్వాలని, ఫేక్ సర్టిఫికెట్లు పొంది అర్హత లేని వారు పెన్షన్ పొందుట వలన నిజమైన దివ్యాంగులకు ఇబ్బంది కలవకుండా చూడాలని కోరగా, కంటికి కనిపించే దివ్యాంగులకు మాత్రం ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరగదని, అర్హత ఉన్నవారు భయపడవద్దని, ఫేక్ సర్టిఫికెట్లు తెచ్చుకొని పెన్షన్లు పొందుతున్న వారి భరతం పడతానని ఎమ్మెల్యే దివ్యాంగులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విరిగినేని గోపాల్, రమణయ్య, నరసయ్య, దివ్యాంగులు పాల్గొన్నారు.

క్రికెట్ విజేతలకు బహుమతుల ప్రదానం

విశాలాంధ్ర-వెలిగండ్ల : నాగులవరం యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన కనిగిరి నియోజకవర్గం స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నందు గెలుపొందిన విజేతలకు మొదట టిడిపి నియోజకవర్గ నాయకులు బహుమతి శ్యామల కాశిరెడ్డి 20000, రెండో బహుమతి ప్రముఖ పారిశ్రామిక వేత్త 15,116 మూడో బహుమతి విగ్నేశ్వర ట్రేడర్స్ కీసరి రమణారెడ్డి 10,116 సౌజన్యంతో శుక్రవారం గెలుపొందిన విజేతలకు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట్రెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, మూడో బహుమతి అందజేసిన కేసరి రమణారెడ్డి చేతుల మీదుగా అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాటలలో పోటీలు పండగ సందర్భాలలో నిర్వహించడం యువతకు ఉత్సాహాన్ని క్రీడా స్ఫూర్తిని పెంచే విధంగా ఉంటుందని పల్లెల్లో పండగ రోజులలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఉంటుందని అన్నారు అనంతరం ముత్తిరెడ్డి శ్రీనివాసరెడ్డి నీ సన్మానించారు ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కటుకూరి మాదారూ, వెన్నా వెంకటేశ్వర్లు రెడ్డి, కీసరి రవి కుమార్ రెడ్డి,ఎక్కంటి శేషి కుమార్ రెడ్డి, ముక్కు మహేష్ రెడ్డి పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం ప్రకటించాలి

గుమ్మా బాల నాగయ్య డిమాండ్

విశాలాంధ్ర-మార్కాపురం : బేస్తవారిపేట మండలంలో కలగోట్ల గ్రామం దగ్గర శుక్రవారం జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన వ్యవసాయ కూలీలైన మల్లాపురం శ్రీను, మొండెం కాశయ్యల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల ఆర్థిక సాయంతో పాటు రెండు ఎకరాల భూమిని మంజూరు చేసి వారి కుంటుంబాలను ఆదుకోవాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మ బాల నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రోజువారి కూలి పనుల్లో భాగంగా మార్కాపురం మండలం భూపతి పల్లి గ్రామం నుండి బేస్తవారి పేట మండలానికి వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్తున్న కూలీలు రోడ్డు ప్రమాదానికి గురై అక్కడికక్కడే దుర్మరణం చెందడం అత్యంత బాధాకరమని ఆయన అన్నారు. మృతుల కుటుంబాలను బాల నాగయ్య పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. స్థానికంగా ఉపాధి అవకాశాలు లేకపోవడంతో జీవనోపాధి కోసం నిత్యం వ్యవసాయ కూలీలు ఇతర ప్రాంతాలకు పెద్ద ఎత్తున వలస వెళుతున్నారని ఆయన ఆందోళన చేశారు. ఆయా కుటుంబాలకు ఇద్దరు మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులు దిక్కు లేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని బాల నాగయ్య ఆందోళన వ్యక్తం చేశారు.

షటిల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు

విశాలాంధ్ర-రాచర్ల : సంక్రాంతి పండుగ సందర్భంగా రాచర్ల మండలం జనసేన పార్టీ నాయకులు శంకర్ నాయుడు సహకారంతో మండల స్థాయి షటిల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో గిద్దలూరుకు చెందిన అంజి టీం మొదటి బహుమతి (8000) రెండవ బహుమతి రాచర్ల గ్రామానికి చెందిన భాషా టీమ్‌కు (4000) మూడవ బహుమతి (2000) రాచర్ల గ్రామానికి చెందిన నజీర్ టీంకి కోరే కృష్ణ, జనసేన పార్టీ నాయకులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ నాయుడు మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించడంలో జనసేన పార్టీ ముందు వరుసలో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అలిశెట్టి వెంకటేశ్వర్లు, తిరుమల శెట్టి వెంకట్రావు, వేశపోగు చిన్న, షేక్ నయాబ్ రసూల్,షేక్ సలీం, రవితేజ,హరి పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్‌కి విజయవంతంగా నిర్వహించిన రాచర్లకు చెందిన భాష, నాగార్జునను శంకర్ నాయుడు అభినందించారు.

నాలుగు తరాల బంధం

అనుభూతులు పంచుకున్న కుటుంబ సమ్మేళనం

విశాలాంధ్ర-కొమరోలు :

నల్లమలలోని నరసింహుని కొండ నాలుగు తరాల ఆత్మీయ సమ్మేళనానికి మురిసిపోయింది. పంచుకున్న హృదయాంతరాలలో దాగిన భాంధవ్యానుభూతులకు పులకించి పోయింది. చెన్నారెడ్డి కుటుంబ తరాల ఆత్మీయాను రాగాలకు తన్మయత్వం చెందింది. ఆ కుటుంబ వారసుల ఐక్యతకు అలరించి ఆశీర్వచనం పలికింది. దాయాదుల మధ్య ఎడతెగని ఘర్షణలతో కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్న వేళ చెన్నారెడ్డి కుటుంబ సభ్యుల కలయిక ఆలోచింపచేస్తోంది. జీవన పోరాటంలో తలో దిక్కున ఉన్న వారిని సంక్రాంతి ఏకం చేయడం తెలుగు వారి ఉమ్మడి కుటుంబ పునాదుల వాసనలు విరజిమ్మాయి. మండలంలోని నల్లగుంట ఎంపీటీసీ చెన్నారెడ్డి వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో తనకుటుంబ సభ్యుల సమ్మేళనం నల్లమలలోని తమ కుల దైవం నరసింహా స్వామి ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించారు. ఆ కుటుంబ వృద్ధులు, వారి వారసులు, మనుమలు, మునిమనుమళ్ళు, మన్మరాళ్లను చూసుకుంటూ మురిసిపోయారు. ఆడ పడుచులకు పుట్టింటి సారె నుంచి వారి సోదరులు తమ ప్రేమను పంచారు. అల్లుళ్లకు నూతన వస్త్రాలు కట్టబెట్టి గౌరవ మర్యాదలు చూపారు. తరాల కుటుంబ సాంప్రదయాలు, వాటి విలువల గురుంచి పెద్దలు వివరించి భవిష్య వారసుల్లో, ఐక్యతకు పునాదులు వేశారు. అక్కడే అందరూ కలిసి భోజనాలు తయారు చేసుకుని సహపంక్తి భోజనాలు చేసారు. అంతక ముందు సడలని తమ ఆత్మీయత అనురాగాలు కలకాలం కొనసాగాలని నరసింహా స్వామికి మొక్కులు చెల్లించారు.

సేంద్రియ ఉత్పత్తులను ప్రోత్సహించాలి

కలెక్టర్ వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించాలని కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకుండా పండించిన సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలను కలెక్టర్ ప్రారంభించారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రదర్శనను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయన ఎరువులు,పురుగు మందులు వాడకుండా సహజ సిద్ధంగా పండించే పంటలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు.సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులను అధికారులు, ప్రజలు ప్రోత్సహించాలన్నారు. మరింత ఆరోగ్యంగా ఉండాలంటే సేంద్రియ ఉత్పత్తులను వినియోగించుకోవాలన్నారు.అధికారుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఉత్పత్తుల ప్రదర్శన,అమ్మకాలను కలెక్టరేట్లోనే అందుబాటులో ఉంచామన్నారు.ప్రభుత్వ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ ఉత్పత్తుల అమ్మకాలు పెరిగితే కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డిడి విజయనిర్మల,సేంద్రియ వ్యవసాయ డిపిఎం వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ఈ పంట నమోదుతోనే పథకాలు

విశాలాంధ్ర - అద్దంకి : ఈ పంట నమోదుతోనే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని అద్దంకి సహాయ వ్యవసాయ సంచాలకులు ధనరాజు అన్నారు. శుక్రవారం గోపాలపురం,దేనువకొండ గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ప్రతి రైతు తాను సాగు చేసిన పంటలకు గ్రామ వ్యవసాయ సహాయకుల వద్ద ఈ పంట నమోదు చేయించుకోవాలన్నారు.కార్యక్రమంలో ఏవో వెంకటకృష్ణ,వ్యవసాయ సహాయకులు వీరేష్, జొన్నలగడ్డ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో పూరిల్లు,చావిడి దగ్ధం

విశాలాంధ్ర - చెరుకుపల్లి : శుక్రవారం తెల్లవారు జామున జరిగిన అగ్ని ప్రమాదంలో పూరిల్లు,చావిడి, గడ్డివామి పూర్తిగా దగ్ధమయ్యాయి. గొల్లపల్లి గ్రామానికి చెందిన అల్లపర్తి పుల్లారెడ్డికి చెందిన ఇంటిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.ఆ మంటలకు పక్కనే ఉన్న పశువుల పాక,గడ్డివామికి కూడా వ్యాపించాయి.దీనితో చావడిలో ఉన్న రెండు పశువులు,ఒక దూడ తీవ్ర గాయాల పాలయ్యాయి.దూడ వెంటనే మరణించగా పశువులు మాత్రం చాలా సమయం కొన ఊపిరితో కొట్టుకున్నాయి.ఫోనులో పశువైద్యులను సంప్రదించినప్పటికీ వారు సకాలంలో స్పందించలేదని బాధితులు బోరున విలపించారు.మంటల తాకిడికి ఇంటి లోని గ్యాస్ సిలిండర్ పేలిపోయింది. సమీపంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.మొత్తం నాలుగు లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.

వాలంటీర్ టీచర్లకు 'ఉల్లాస్'

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి మండలం వెలుగు కార్యాలయంలో ఎంపీడీవో కార్యాలయంలోని సూపరిండెంట్ శ్రీనివాస రావు అధ్యక్షతన వాలంటీర్ టీచర్లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ చదువురాని నిరక్షరాస్యులకు చదవటం రాయటం తో పాటు డిజిటల్ ఆర్థిక సాంకేతిక రంగాల్లో అక్షరాస్యతే లక్ష్యంగా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఏటీఎం మాట్లాడుతూ ఒక్కొక్క వాలంటీర్‌కి పదిమంది చొప్పున మ్యాచింగ్-బ్యాచింగ్ చేయడం జరిగిందని వారికి అక్షరాస్యులుగా తీర్చిదిద్దటంతో పాటు ఆర్థిక సాంఘిక రంగాల్లో వారిని ముందు ఉంచడం వారి లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉపసంచాలకులు పి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి వాలంటీర్‌కి వయోజన విద్యను అందించుటకు పరికరాలు కొనుగోలుకు 400 రూపాయలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు,వాలంటీర్లు పాల్గొన్నారు.

పంట నమోదు చేయించుకోవాలి

విశాలాంధ్ర - పొదిలి : స్థానిక పొదిలి రైతు ఐదు ,ఆరు సేవా కేంద్రాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి షేక్ జైనులాబ్దిన్ రైతులతో మాట్లాడుతూ రైతులు అందరూ తప్పనిసరిగా రబీలో వేసినటువంటి పంటలను పంట నమోదు చేయించు కోవాలని, చేయించుకున్న వాటికి తప్పని సరిగా ఇకెవైసి చేయించుకోవాలన్నారు. కందికాయ ఈగ ఆశించినప్పుడు నష్టం బయటికి కనిపించదని , దీని పిల్ల పురుగులు కాయలోపులే ఉండి గింజల్ని తినేస్తాయన్నారు. అలాగే తల్లి పురుగు లేత పిందె దశలో ఉన్నప్పుడు కాయపై గుడ్లు పెడుతుందన్నారు. ఈ పురుగు అన్ని దశలలోను, కాయలోపలే పూర్తి చేసుకుని తల్లి పురుగు మాత్రమే బయటికి వస్తుందని, దీని నివారణకు పిందె దశలోనే ఐదు శాతం వేప గింజల కషాయాన్ని పిచికారి చేసినట్లయితే గుడ్లు పెట్టకుండా ఆపవచ్చన్నారు. గింజ గట్టి పడే దశలో డైమిథోయేట్ రెండు మిల్లీలు లేదా ప్రొఫెనోఫాస్ రెండు మిల్లీలను ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. మండల ఉద్యానవన అధికారి సంధ్యా మాట్లాడుతూ మిరప పంటలో తామర పురుగు మరియు నల్లి ఉధృతి గమనించడం జరిగింది. తామర పురుగు నివారణకు అధిక మోతాదులో నత్రజని ఎరువును వాడకూడదని తెలియజేశారు. మల్చింగ్ మరియు బులుగు అట్టలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. రైతులు భాస్వరం ఎరువు ఎక్కువగా ఉండే వాటిని పూర్తిగా ఆపివేయాలన్నారు. బలం మందులైన మ్యక్స్-నాలుగు గ్రాములు, పంతొమ్మిది. పంతొమ్మిది పంతొమ్మిది, నలభై మూడు. జీరో నలభై ఐదు ను పైపాటుగా అందించాలని, నల్లి నివారణకు ఓమైట్ లేదా అబాసిన్ రెండు గ్రాములను ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఆజాద్ సతీమణి మృతికి ఎమ్మెల్యే సంతాపం

విశాలాంధ్ర - పర్చూరు : టీడీపీ చిన్నగంజాం మండలం ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ కలాం ఆజాద్ సతీమణి సయ్యద్ ఖాజున్నీసా బీబీ మృతికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సంతాపం తెలిపారు.ఆమె మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఖాజున్నీసా బీబీ మృతి ఆమె కుటుంబ సభ్యులకు తీరని లోటు అన్నారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఏలూరి తెలిపారు.

నేడు సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - పర్చూరు : పర్చూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశము స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని ఎంపీడీవో ప్రద్యుమ్నకుమార్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర - వేటపాలెం : మండలంలోని 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మతుల కారణంగా శనివారం మధ్యాహ్నం 1గంట నుండి 4 గంటల వరకు దేశాయిపేట,వేటపాలెంలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని వినియోగదారులు అందరూ గమనించి తమకు సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు అనంతవరంకు గొట్టిపాటి, ఏలూరి రాక

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని అనంతవరం గ్రామంలో శనివారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్,పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పర్యటించనున్నట్లు టీడీపీ నాయకులు గుదే తారక రామారావు,కొరటాల వంశీకృష్ణ తెలిపారు. సాయంత్రం 5 గంటలకు గ్రామంలో 25 లక్షల నిధులతో పూర్తి చేసిన సిమెంటు రోడ్ల,మినీ గోకులాల ప్రారంభోత్సవం జరుగుతుందన్నారు.రైస్‌మిల్ బజారు నుండి ప్రారంభమై స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తారన్నారు. అనంతరం ఇరువురు నేతలు గ్రామంలో జరుగుతున్న ఎన్టీఆర్ కళాపరిషత్ నాటికల పోటీల కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. మండలాలలోని తెలుగుదేశంపార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళా కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

రైతులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర - వేటపాలెం : మండల పరిధిలోని పందిళ్ళపల్లి, రామన్నపేట గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు అవగాహన సదస్సు జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సోదరులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరతో అమ్ముకోవాలంటే గ్రామ వ్యవసాయ సహాయకులుని సంప్రదించి ధాన్యంలో తేమ శాతం పరీక్ష చేయించుకొని,షెడ్యూల్ తీసుకొని ధాన్యంలో తేమశాతం 17శాతం ఉండేట్లు శుభ్రం చేసి తాలు లేకుండా ఉన్న ధాన్యాన్ని పి.ఏ.సి.ఎస్ పందిళ్లపల్లిలో గోనె సంచులు అందుబాటులో ఉంటాయని,లేని యెడల సొంత ఖర్చుతో వాహనం,గోనె సంచులు తెచ్చుకున్నట్లైతే ప్రభుత్వం వారికి ఆ ఖర్చులకు సంబంధించిన ప్రభుత్వం రైతు అకౌంట్‌కి జమ చేయడం జరుగుతుందన్నారు.పలు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎం.జస్వంత్,గ్రామ వ్యవసాయ సహాయకులు పి.కుసుమకుమారి, కావ్య,సెరీనా,రుఫియా రైతులు పాల్గొన్నారు.

15 ఎకరాల గడ్డివామి దగ్ధం

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ఆరుంభాక పంచాయతీ తోట అప్పయ్యకు చెందిన 15 ఎకరాల గడ్డివామి అగ్నికి ఆహుతి అయింది.సాయంత్రం సమయంలో మంటలు రావడంతో గ్రామస్తులు ఆర్పే ప్రయత్నం చేశారు.అప్పటికే మంటలు మొత్తం వ్యాపించడంతో చేసేదేమీ లేక అగ్నిమాపక సిబ్బందికి తెలియజేశారు. వారు వచ్చే సమయానికి కాలిపోయింది సుమారు నాలుగు లక్షల వరకు ఉంటుందని బాధితులు తెలిపారు.

వ్యవసాయ యంత్ర పరికరాలు పరిశీలన

విశాలాంధ్ర-పిసిపల్లి : పిసిపల్లి మండలంలో గత సంవత్సరం రైతులకు సబ్సిడీపై ఇచ్చిన వ్యవసాయ యంత్ర పరికరాలను చింతగుంపల్లి లో గిద్దలూరు ఏడిఏ బాలాజీ నాయక్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సేవ కేంద్రాలలో యంత్ర పరికరాలు అందుబాటులో ఉంచాలని నిర్ణయించిన ధరలకు రైతులు యంత్ర పరికరాలను వినియోగించుకోవాలని తెలియజేశారు ప్రకాశరావు మాట్లాడుతూ వ్యవసాయ యంత్ర పరికరాలను ఇతర రైతులు కూడా వినియో గించుకో వచ్చునని తెలియజేశారు అనంతరం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా కంది పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు సలహాలు తెలియజేశారు. ఏఈఓ పుల్లయ్య వీఏఏ రసూల్ పాల్గొన్నారు.

అరుణోదయ వృద్ధ ఆశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ప్రముఖ అంబేద్కర్ వాది నాగులుప్పలపాడు మండలంలో ఉప్పుగుండూరు లోని దళిత కాలనీలో విద్యా వ్యాప్తికి కృషి చేసిన ఎయిడెడ్ స్కూల్ పూర్వ కరస్పాండెంట్ దివంగత శిఖ చిన సోమయ్య 6వ వర్ధంతి శుక్రవారం నిర్వహించారు. స్థానిక అరుణో దయ వృద్ధ ఆశ్రమంలో కుటుంబ సభ్యులు, మిత్రులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వారి కుమారులు శిఖ సంధ్యా సుందర్, రిటైర్డు డిపో మేనేజర్ కె. జె నవీన్ కుమార్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సీనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమార్.ఉపాధ్యాయురాలు దయావతి, అనిత, జిల్లా కోర్టు సీనియర్ అసిస్టెంట్ కొలకలూరి సురేష్ పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మండలాధ్యక్ష పదవి ఎన్నిక

విశాలాంధ్ర-పుల్లలచెరువు : శుక్రవారం పుల్లలచెరువు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష ఎన్నికలు ప్రస్తుత మండల అధ్యక్షులు గ్రంధిశిల వెంకట కృష్ణారావు ఆధ్వర్యంలో వారి షాపులో నిర్వహించడం జరిగినది. ఈ ఎన్నికల కార్యక్రమానికి ఎన్నికల అధికారులుగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ టూరిజం శాఖ చైర్మన్ అనుమాలశెట్టి సుబ్బారావు ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్య నిర్వహణ సభ్యులు కొత్త మాసు సుబ్రమణ్యం పుల్లలచెరువు మండల ఆర్యవైశ్య అధ్యక్షులుగా గోపవరపు వెంకట గురునాథం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకట ఫణీంద్ర కుమార్ ఉపాధ్యక్షులుగా కాసుల రాంప్రసాద్ కోశాధికారిగా కాసులు వెంకటేశ్వర్లు ను ఎన్నుకున్నట్లు తెలిపారు. కోట హనుమంతరావు అధ్యక్షులు ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆదేశాలు మేరకు ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశులు హనుమంతరావు, బాల రామాంజనేయులు, వెంకట స్వామి వెంకటేశ్వర్లు, భాస్కర్, వెంకటేశ్వర్లు, నరసింహారావు, పుల్లారావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతుల సమస్యలపై స్పందించాలి

కలెక్టర్ వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : విభిన్న ప్రతిభావంతుల సమస్యల పరిష్కారంలో అధికారులు సానుకూలంగా స్పందించాలని కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశించారు.ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విభిన్న ప్రతిభావంతుల సమస్యల పరిష్కార కార్యక్రమం శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో జరిగింది.దివ్యాంగుల నుంచి వచ్చిన అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. గతంలో వచ్చిన అర్జీల పరిష్కారంపై ఆరా తీశారు.జిల్లాలో వికలాంగుల సంక్షేమ కార్యాలయం ఏర్పాటుకు ప్రతిపాదన పంపామన్నారు.జిల్లా నలుమూలల నుండి జిల్లా కేంద్రానికి దివ్యాంగులు వచ్చేలా బస్సు సౌకర్యం ఏర్పాటుపై చర్చించారు.దివ్యాంగులు బాపట్లకు వచ్చేలా బస్సు సౌకర్యం ఎందుకు ఏర్పాటు చేయలేదంటూ ఆయన అసహనం వ్యక్తపరిచారు. దివ్యాంగులు అర్జీలు పెట్టి నెల గడిచినా ఎందుకు స్పందించలేదని ఆరా తీశారు.బస్సు సౌకర్యంపై వెంటనే ప్రతిపాదనలు తయారు చేసి ఆర్టీసీ అధికారులకు పంపాలని దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి ని ఆదేశించారు.ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే దివ్యాంగులకు కొత్త పింఛన్ల మంజూరు ప్రక్రియ చేపడతామన్నారు.మంచం పట్టిన వ్యాధిగ్రస్తులకు రూ.15వేలు పింఛను మంజూరు కొరకు గుంటూరు జనరల్ ఆసుపత్రికి తీసుకువెళ్లే బాధ్యత జిల్లా వైద్య శాఖ అధికారిపై ఉందన్నారు.అక్కడ ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తేనే పింఛన్ మంజూరు అవుతుందన్నారు. దివ్యాంగుల సమస్యలను పరిష్కరించుటకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీలను వెనువెంటనే పరిష్కరిస్తే అర్జీదారులు సంతోషం వ్యక్తపరుస్తారన్నారు.వచ్చిన తక్కువ అర్జీలను కూడా పరిష్కరించకపోవడం పట్ల అధికారులలో నిర్లిప్తత వ్యక్తమవుతుందన్నారు.అర్జీలను వెంటనే పరిష్కరించాలన్నారు.లేనిచో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి వారంలో మూడు రోజులపాటు బాపట్లలో అందుబాటులోనే ఉండి పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజా సమస్యలపై ఆన్‌లైన్‌లో వచ్చిన అర్జీలను అధికారులు చూడటం లేదన్నారు.అర్జీల పరిష్కారంపై సంబంధిత అర్జీదారునికి ఫోన్ చేసి అవగాహన కల్పించాలన్నారు.వారిని సంతృప్తి పరచాలన్నారు.అర్జీలు పునరావృతం గాకుండా చూడాలన్నారు. కిందిస్థాయిలో అర్జీల పరిష్కారంలో నాణ్యత పెంచేందుకు గ్రామ,మండల స్థాయిలలో సిబ్బందికి శిక్షణా తరగతులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.కులగణన కింద వచ్చిన అర్జీలను పూర్తి స్థాయిలో పరిష్కరించాలన్నారు. కులగణన అర్జీల స్వీకరణ గడువు ఈనెల 16 నుండి 20 తేదీకి ప్రభుత్వం పొడిగించిందన్నారు.

- ప్రతినెల మూడవ శుక్రవారం నిర్వహించే ప్రత్యేక దివ్యాంగుల సమస్యల పరిష్కార కార్యక్రమాన్ని 4వ శుక్రవారానికి మార్చినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.గిరిజన ప్రజల సమస్యల పరిష్కార కార్యక్రమంతో పాటు దివ్యాంగుల సమస్యల పరిష్కార కార్యక్రమం కలిపి నిర్వహిస్తామన్నారు. సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ బెల్ట్ షాపులు అరికట్టాలి

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలోని ఆవుల మంద చిన్న పంచాయతీ గ్రామమైన 8 అక్రమ మద్యం బెల్ట్ షాపులు జోరుగా విక్రయిస్తున్నారని ఆ గ్రామ మహిళలు పెద్ద ఎత్తున శుక్రవారం మండల తహసిల్దారు కార్యాలయానికి చేరుకొని తహసిల్దారు గద్దల రజినీకుమారికి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ కురిచేడులో మూడు మద్యం షాపులో లాటరీ విధానంలో చేజిక్కించుకున్న దుకాణదారులు ఎవరు ఇంతటికి వారు మండలంలో బెల్టు షాపుల ద్వారా గ్రామాలకు నిత్యం మద్యం సరఫరా చేస్తూ అధిక లాభాలు గడిస్తున్నారు. ఈ నేపథ్యంలో మా గ్రామము చిన్న పంచాయతీ అయినా పోటాపోటీగా 8 బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు. గ్రామాలలో బెల్ట్ షాపులో అందుబాటులో ఉండటం వలన కష్టపడి పని చేసి వచ్చిన ప్రియులు అందుబాటులో ఉన్న మద్యాన్ని కొనుగోలు చేసి మద్యం సేవించి కుటుంబాలలో గొడవలు జరుగుతున్నాయని ఈ మద్యం గొడవల వల్ల కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే స్థానిక పోలీస్ స్టేషన్లో కూడా గ్రామంలో బెల్ట్ షాపులు నిర్మూలించాలని స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఎం శివాకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి కిలారి పెద్ద కొండయ్య మాజీ నీటి సంఘం అధ్యక్షులు గొట్టిపాటి బాలకోటయ్య మహిళలు పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహం

విశాలాంధ్ర - తాళ్లూరు : వాతావరణంలో వస్తున్న అనూహ్యమైన మార్పుల వలన కొన్ని సందర్భాలలో చేతికి అంది వచ్చిన పంటలు దెబ్బతిని రైతులు ఎక్కువగా నష్టపోయే ప్రమాదం ఉందని వ్యవసాయాధికారి ప్రసాదరావు అన్నారు. అలాంటి పరిస్థితులలో చిరుధాన్యాల సాగు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఏవో తెలిపారు. నాగంబొట్ల పాలెం తూర్పుగంగవరం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతి సాగు పద్ధతులు పాటిస్తే తక్కువ ఖర్చుతో పురుగు, తెగుళ్ల నియంత్రణ చేపట్టవచ్చని అన్నారు. ప్రకృతి కషాయాలు వాడి తెగుళ్ల నివారణ మార్గాలను వివరించారు. కార్యక్రమంలో ప్రకృతి సాగు ఇన్చార్జి పి. నరసింహం, ఐసీ ఆర్ పి వాణి పాల్గొన్నారు.

'ఉల్లాస్'ను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-కొండపి : స్థానిక వెలుగు కార్యాలయంలో వయోజన విద్యపై డ్వాక్రా మహిళలకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వెలుగు కార్యాలయం లో ఉల్లాస్ - వయోజన విద్యా కార్యక్రమం పై వివో ఏలకు, వాలంటీర్లకు శిక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఏపీఎం బి గోపీనాథ్ తెలిపారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల అభివృద్ధి అధికారి రామాంజనేయులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయం తో ప్రారంభించి న ఈ ఉల్లాస్ ప్రోగ్రామ్ వయోజనులు అయిన 18 నుండి 60 వయస్సు కలిగిన మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలములో పనిచేస్తున్న స్టాఫ్, వివో ఏలు సక్రమముగా పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. ఏపీఎం గోపీ నాథ్ మాట్లాడుతూ మొదటి విడతగా పెరిదేపి ,మిట్టపాలెం , చిన్న వెంకన్నపాలెం, నేతివారిపాలెం, నెల్లూరు పాడు గుర్రపుడియ గ్రామాలలో 907 మంది అభ్యాసకులు ను ఎంపిక చేసి , స్వచ్ఛంద గా వారికి శిక్షణ ఇష్టానికి ముందుకు వచ్చిన 90 వాలంటీర్ టీచర్లు చే 45 రోజుల పాటు శిక్షణా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. కోఆర్డినేటర్ రవీందర్ రెడ్డి, టీచర్ల కు వివో ఏ లకు శిక్షణా కరదీపిక పై శిక్షణ ఇచ్చారు. మహిళలకు ముఖ్యముగా మూడు రకాల శిక్షణలు, ప్రాథమిక విద్య ఆర్థిక క్రమ శిక్షణ విద్య డిజిటల్ (సాంకేతిక విద్య) లపై అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రతి రోజు సాయంత్రం ఒక గంట పాటు వలంటీర్ టీచర్లు శిక్షణ క్లాస్ లు నిర్వహించాలని కోరారు. శిక్షణ అనంతరం ప్రతి గ్రామానికి కరదీపిక లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీసీలు మల్లిఖార్జున, కృష్ణారెడ్డి, రామాంజనేయులు మరియు సంబంధిత గ్రామాల వివో ఏ లు, వాలంటీర్ టీచర్లు పాల్గొన్నారు.

ప్రకాశం జిల్లాను కుష్టువ్యాధి రహితంగా మార్చాలి

కలెక్టర్ తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రకాశం జిల్లాను కుష్టువ్యాధి రహితంగా మార్చేలా ప్రజలకు విస్తృత అవగాహకు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఈ దిశగా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆమె ఆదేశించారు. శుక్రవారం ప్రకాశం భవనంలో ఆమె అధ్యక్షతన జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. డి.ఎం.హెచ్.ఓ. టి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో కుష్టు వ్యాధి పరిస్థితిని వివరించారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి కుష్టువ్యాధి నిర్ధారణ కోసం ప్రత్యేక అవగాహన, ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గత ఏడాది నవంబరు నెలాఖరు వరకు జిల్లాలో మొత్తం 91 కేసులు ఉన్నట్లు గుర్తించామన్నారు. "జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనా కార్యక్రమం"లో భాగంగా కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించడానికి, ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ నెల 20వ తేదీ నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆశాతోపాటు మరో పురుష ఫీల్డ్ లెవల్ వర్కర్ (ఎఫ్.ఎల్.డబ్ల్యు.) ప్రతి ఇంటికీ వెళ్లి పరీక్షలు, ప్రచారం చేస్తారని ఆయన తెలిపారు. ఆరోగ్యకార్యకర్తలు ఇంటికి వచ్చినప్పుడు చర్మంపై స్పర్శలేని మచ్చలు, బొడిపెలు, కనుబొమ్మలు మరియు కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం, చల్లని లేదా వేడి వస్తువులను గుర్తించలేకపోవడం, ముక్కు దిబ్బడ, ముక్కులో నుంచి రక్తం కారడం, అరచేతులు, అరికాళ్లలో స్పర్శ కోల్పోవడం వంటి లక్షణాలు ఉన్న ప్రజలు పరీక్షచేయించుకోవాల్సి ఉంటుందని ఆయన చెప్పారు. ఎం.డి.టి. చికిత్సతో వ్యాధి పూర్తిగా నయమవుతుందని అన్నారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ అనుమానిత కేసులను గుర్తిస్తే వెంటనే చికిత్స ప్రారంభించాలని ఆదేశించారు. జిల్లాను కుష్టువ్యాధి రహితంగా మార్చడానికి సంబంధిత శాఖలు విస్తృత అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకు సంబంధిత పోస్టర్ ఆమె ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా కుష్టువ్యాధి నిర్మూలన అధికారి సురేష్ కుమార్, డి.పి.హెచ్.ఎస్. సూరిబాబు, డి.ఈ.ఓ. కిరణ్ కుమార్, డి.పి.ఓ. వెంకట నాయుడు, ఐడీపీ సి.ఈ.ఓ. చిరంజీవి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి లక్ష్మా నాయక్ పాల్గొన్నారు.

నేడు తాళ్లూరు, తూర్పుగంగవరంల్లో ఎన్టీఆర్ వర్ధంతి

విశాలాంధ్ర - తాళ్లూరు : తాళ్లూరులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఈ నెల 18వతేదీ ఉదయం 10.30గంటలకు ఆంధ్రుల ఆరాధ్యదైవం ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు జరుగనున్నట్లు మండల టీడీపీ అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి దర్శి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్ సాగర్, దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన టీడీపీ పార్టీశ్రేణులు, ఎన్టీఆర్ అభిమానులు అధిక సంఖ్యలో గ్రామాలకు చెందిన టీడీపీ పార్టీశ్రేణులు, ఎన్టీఆర్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. తూర్పుగంగవరం గ్రామంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు జరుగనున్నట్లు గ్రామ టీడీపీ అధ్యక్షులు కనిశెట్టి రామలక్ష్మయ్య తెలిపారు. టీడీపీ, ఎన్టీఆర్ అభిమానులు ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో పాల్గొనాలని తెలిపారు.

ఘనంగా త్యాగరాజ స్వామి ఆరాధనా మహోత్సవం

విశాలాంధ్ర - బేస్తవారిపేట : త్యాగరాజ స్వామి ఆరాధనా మహోత్సవ కార్యక్రమం బేస్తవారిపేట నాయీ బ్రాహ్మణ సంఘం యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పట్టణంలో స్వామి వారి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మండల నాయీ బ్రాహ్మణ కుటుంబ సంఘాలకు, పెద్దలకు వివిధ మండలాల నుండి వచ్చిన నాయీ బ్రాహ్మణులకు సంఘం యూత్ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

విశ్వనాధపురం, లేళ్లపల్లిల్లో 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండలంలోని విశ్వనాధపురం మరియు లేళ్లపల్లి గ్రామ రైతు సేవ కేంద్రం యందు శుక్రవారం నాడు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమం యందు మండల వ్యవసాయ అధికారి నీరజ పంటల యొక్క యాజమాన్యం గురించి, పంటలో వచ్చే చీడపీడల యొక్క నివారణ గురించి వివరించడం జరిగింది.అదేవిధంగా పంటలు యందు రసాయనాలను వాడకాన్ని తగ్గించాలని రైతు సోదరులకు సూచించారు. రైతు సోదరులకు వరి పంటలో కాలి బాటలు తీసుకోవాలి మరియు మిరప పంట చుట్టూ రెండు వరుసలలో జొన్న పైరు వేయడం ద్వారా కొంతవరకు రసం పీల్చు పురుగుల ఉధృతి తగ్గించుకోవచ్చు అని రైతులకు వివరించారు. ఇలాంటి యాజమాన్య పద్ధతులు పాటించడం వల్ల రైతులు అధిక దిగుబడులు పొందవచ్చు అన్నారు. ఏంఈఓ ధనేశ్వర్ నాయక్, ప్రేమ్ కుమార్, బాదుల్ల పాల్గొన్నారు.

అక్రమ కట్టడాల తొలగింపు

విశాలాంధ్ర - కనిగిరి : కనిగిరి పట్టణంలోని స్థానిక ఎమ్మెస్సార్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న సైడ్ కాలువల మీద అక్రమ కట్టడాలను మున్సిపల్ కమిషనర్ డానియల్ జోసెఫ్ ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది జెసిబి సహాయంతో తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానికులు రెండు నెలలకు ఒకసారి నెలకు ఒకసారి నగర అభివృద్ధి పేరుతో కట్టడాలను కూల్చివేయటం సరికాదని సరైన మార్కింగ్ ఇచ్చి గవర్నమెంట్ స్థలం ఎక్కడ వరకు ఉందో అంతవరకు అక్రమ కట్టడలను తొలగించి అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించాలని పట్టణవాసులు కోరుతున్నారు.

ఆకు ముడత నివారణకు చర్యలు

వ్యవసాయ అధికారి నిర్మలా కుమారి

విశాలాంధ్ర - సింగరాయకొండ : సింగరాయకొండ మండల పరిధిలోని పాకల, పాత సింగరాయకొండ గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో సహాయ వ్యవసాయ సంచాలకులు నిర్మల కుమారి మాట్లాడుతూ పిఎం కిసాన్ పథకం కింద నమోదైన ప్రతి రైతు మార్చి 31 లోపు ఫార్మర్ రిజిస్ట్రేషన్ స్థానిక రైతు సేవ కేంద్రాలలో పూర్తి చేసికోవలసిందిగా తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ గ్రామంలో పంటవేసిన ప్రతి రైతు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవలసినదిగా తెలియజేశారు పిఎం కిసాన్ కొరకు బ్యాంకు అకౌంట్ ని తప్పనిసరిగా ఎన్. పి. సి. ఐ మ్యాపింగ్ చేయించుకో వలసినదిగా తెలియజేశారు. అనంతరం సహాయ వ్యవసాయ సంచాలకులు మండల వ్యవసాయ అధికారి, వరి పంటలో క్షేత్ర సందర్శన చేయడం జరిగినది ఇందులో భాగంగా వరి పంటలో పొటాష్ దాతులోపాలను మరియు ఆకు ముడతను గుర్తించడం జరిగినది వీటికి నివారణ చర్యలుగా ఎకరాకు 20 కేజీలుపొటాష్ పైపాటుగా వేసుకోవలసినదిగా మరియు ఆకు ముడత నివారణకు ఎసిపేట్ మందును 1 గ్రా లీటర్ నీటికి కలిపి 200 లీటర్లు ఎకరాకు పిచికారి చేసుకోవలసినదిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి జమీర్, గ్రామ వ్యవసాయ సహాయకులు కిషోర్, సురేష్, అరుణ్ చంద్ మరియు గ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు.

పాస్టర్లకు దుస్తులు అందజేత

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కంభం, మార్కాపురం, తర్లుపాడు కొనకనమిట్ల, పొదిలి మండలాల పరిధిలోని 150 మంది పాస్టర్లకు సరోజినీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ డైరెక్టర్ పందిటి కాంతారావు శుక్రవారం మండలంలోని ఎదురు రాళ్లపాడు కాలనీలో దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కాంతారావు మాట్లాడుతూ మా ఫౌండేషన్ ద్వారా అనాథ పిల్లలను చదివించడం, ప్రతి ఏడాది పండుగలకు పేదలకు దుస్తులు అందజేస్తున్నామని, అంతేకాకుండా పలు సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సభకు పాస్టర్ గొంగటి సురేష్ కుమార్ అధ్యక్షత వహించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో మార్కాపురం పొదిలి తర్లుపాడు కొనకనమిట్ల మండలాల పాస్టర్ల సంఘం అధ్యక్షుడు ఇమ్మానియేల్ పాస్టర్లు విజయ్ కుమార్, రవికుమార్ జి ఏలియా సంఘ పెద్దలు పండిట్ ఏసేబు వెలుగొండయ్య జాన్ తదితరులు పాల్గొన్నారు.

శనగ పంట పరిశీలన

విశాలాంధ్ర-ముండ్లమూరు : రబీలో సాగు చేసిన పంటలను దర్శి వ్యవసాయ శాఖ ఏడీఏ కే బాలాజీ నాయక్ పరిశీలించారు. మండలంలోని నాయుడుపాలెం గ్రామంలో శుక్రవారం(సూపర్ చెక్) శనగ పంట లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నంబర్లు ఆధారంగా వేసిన పంటలను ఆయన పరిశీలించారు. రికార్డులు ఆధారంగా రైతులు వేసిన సర్వే నంబర్లలో వారు వేసిన పంటలు ఉన్నాయా లేవా అని పరిశీలించారు. గ్రామంలో ఏడు సర్వే నెంబర్లు ఆధారంగా పంటలను పరిశీలించగా, రికార్డులలో నమోదైన పంటలు రైతులు వేశారని ఆయన తెలియజేశారు. గ్రామ వ్యవసాయ సహాయకురాలు వీరాంజమ్మ, పాల్గొన్నారు.

గలిజేరుగుళ్లలో...

విశాలాంధ్ర - బేస్తవారిపేట : మండలంలోని హనుమాయపల్లి, గలిజేరుగుల్ల గ్రామాల్లో శుక్రవారం మండల వ్యవసాయ అధికారి జక్కం మెర్సీ ఆధ్వర్యంలో 'పొలంపిలుస్తుంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కజొన్న సీడ్ ప్రొడక్షన్ పంట వేసిన రైతులు తప్పనిసరిగా కంపెనీ డీలర్ దగ్గర అగ్రిమెంట్ తీసుకోవాలని, దీని ద్వారా పంట దిగుబడి రాని పక్షంలో రైతులు నష్ట పోకుండా వుంటారని తెలిపారు. క్షేత్ర పర్యటనలో భాగంగా మొక్కజొన్న పంటలో కత్తెర పురుగును గమనించి, నివారణకు కోరాజిన్, ప్రోక్లైమ్ పురుగు మందులను మొక్క సుడిలో పడే విధంగా పిచికారి చేసుకోవాలని తెలిపారు.

మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛత దివాస్ నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛత దివాస్ కార్యక్రమాలు ప్రతినెల మూడవ శనివారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా అధికారులతో స్థానిక కలెక్టరేట్‌లో శుక్రవారం ఆయన సమీక్ష నిర్వహించారు.స్వచ్ఛభారత్-స్వచ్ఛత మిషన్ ద్వారా నిర్వహించే కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. పర్యావరణ పరిరక్షణ,ప్రజల ఆరోగ్యం లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ప్రజలు ఆరోగ్యంగా,ఆహ్లాదకరమైన వాతావరణంతో జీవించే అవకాశాలను కల్పించాలి.ప్రతి నెల ఒక అంశాన్ని ప్రాధాన్యతగా తీసుకొని విస్తృతంగా కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఆ మేరకు జిల్లా యంత్రాంగం, ఎంపీడీవోలు,తహసీల్దార్లు సమగ్ర ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు ఈనెల 20 నుంచి 31వ తేదీ వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ఓబిఎంఎంఎస్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు.రణ సదుపాయం పొందగోరే అభ్యర్థులు గ్రామ,వార్డు సచివాలయాలను సంప్రదించాలన్నారు.ప్రభుత్వ కార్యక్రమాలలో అధికారులు విధిగా ప్రోటోకాల్ పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు.

భూముల రీసర్వేకు రైతులు సహకరించాలి

తహసీల్దార్ షాకీర్ పాషా

విశాలాంధ్ర - నిజాంపట్నం : భూముల రీ సర్వేకు రైతులందరూ సహకరించాలని తహసీల్దార్ షాకీర్ పాషా అన్నారు.శుక్రవారం మండలంలోని ముత్తుపల్లి గ్రామంలో భూముల రీ సర్వేపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీన ముత్తుపల్లి గ్రామంలో భూముల రీ సర్వే కార్యక్రమం మొదలవుతుందని చెప్పారు.రీ సర్వే జరుగు సమయంలో సంబంధింత రైతులు హాజరై తమ భూమిపై హక్కు గల పత్రాలు అధికారులకు ఇస్తే భూమి హద్దులు నిర్ణయిస్తారు అని చెప్పారు.కావున రైతులు రీ సర్వే జరిగే సమయంలో అందుబాటులో ఉండాలని సూచించారు.రీసర్వేపై గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు తహసీల్దార్ సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిట్టు లక్ష్మి ఏడుకొండలు రెడ్డి,వీఆర్వో వేణు,సర్వే అధికారులు సిబ్బంది, సచివాలయం సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మండలంలోని ఈపురుపాలెం హై స్కూల్ సెంటర్లో చీరాల బాపట్ల రహదారిపై ప్రయాణిస్తున్న వాహనదారులకు రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై ఏ.చంద్రశేఖర్ మాట్లాడుతూ ద్విచక్ర వాహన చోదకులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలన్నారు. వాహన చోదకులు,ప్రయాణికులు సీట్ బెల్ట్ ధరించాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు.వాహనాలను పరిమితికి మించి వేగంగా నడపవద్దని కోరారు.వాహన చోదకులు ఆర్ సి,డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్,పోల్యూషన్ వంటి ధ్రువపత్రాలు కలిగి ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది,వాహన చోదకులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు వారి ఖ్యాతిని చాటిన ఎన్టీఆర్

- **నాటిక రంగం ఒక మహా కడలి**
- **ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**

విశాలాంధ్ర - యద్దనపూడి : తెలుగువారి ఖ్యాతిని జ్యోతిని ఖండ ఖండాంతరాలలో చాటి చెప్పిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని చిలకలూరిపేట ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు అన్నారు. మండలంలోని అనంతవరం గ్రామంలో ఎన్టీఆర్ కళాపరిషత్ వేడుకల్లో భాగంగా కొత్తపల్లి నాగేశ్వరరావు కళా ప్రాంగణంలో జరిగిన నాటికల పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సభాధ్యక్షుడిగా గుదే పాండురంగారావు వ్యవహరించారు. ఆత్మీయ అతిథులు టీవీ విశ్లేషకులు కందుల రమేష్, తెలుగు టీవీ నిర్మాతల మండల అధ్యక్షులు ఆరెకట్ల ప్రసాద్ , సన్మాన గ్రహీత సినీ విశ్లేషకులు ఇడుపులపాటి సాంబశివరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశ రాజకీయాలను మార్చిన శక పురుషుడు ,తెలుగు జాతిఉన్నంత వరకు గుర్తు పెట్టుకోవాల్సిన వ్యక్తి ఎన్టీఆర్, సినీ రంగంలో అన్ని పాత్రలు చేయగల నటుడు ఎన్టీఆర్ ఒక్కరేనని, ఈప్రపం చంలోనే ఎవరూ లేరని అన్నారు. రాజకీయాలలో మొట్టమొదట సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఆయన ప్రతి ఒక్కరికి మార్గదర్శి అని అన్నారు. ఎన్టీఆర్ కళాపరిషత్ ఏర్పాటు చేసి మూడు సంవత్సరాల నుంచి విజయవంతంగా నడుపుతున్న అధ్యక్షులు గుదే పాండురంగారావును అభినందించారు. మూడవరోజు మూడు నాటికలను ప్రదర్శించారు.మొదటి నాటికగా యువభేరి థియేటర్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నా శత్రువు నాటిక ద్వారా నటులు ఈనాడు ప్రతి మనిషి టెక్నాలజీతో బాగా ముడి పడిపోయింది ఎవరికి వారు లాప్టాప్‌లు సెల్‌ఫోన్లతో బిజీగా గడుపుతూ బంధాలకు, అనుబంధాలకు దూరమై ఒంటరి వారైపోతున్నారంటూ టెక్నాలజీని అవసరానికి మాత్రమే వాడితే దానికి మించిన మంచి మిత్రుడు మరొక ఉండరని అవసరం ఉన్నా లేకున్నా ఏది పడితే అది చదువుకుంటూ వెళ్తే మాత్రం జీవితంలో ఊహించని ప్రమాదాలు సంభవిస్తాయని సందేశంతో సాగింది. రెండవ నాటిక స్నేహ ఆర్ట్స్ వింజనంపాడు వారి ఆధ్వర్యంలో కొండంత అండ నాటికతో నటులు ఒక రైతుకు తన కుటుంబంలో, తోటి రైతుల కుటుంబాలలో ఎదురైన అనేక చిక్కుముడులను విడదీసి సమాజానికి ఓ మార్గదర్శకుడిగా నిలిచిన కొండయ్య జీవిత కథ ఈ నాటిక కొండంత అండ ప్రేక్షకులను ఆలోచింపజేసింది.మూడో నాటిక దేశంలో చిన్నారులు, ఆడబిడ్డలో పై జరుగుతున్న అఘాయిత్యాలు, యువత పడుతున్న తప్పుదోవ, రాజకీయ నాయకుల భూకబ్జాలు, దోపిడీలు ఇన్ని జరుగుతున్న రాజకీయ నాయకులు మాత్రం దేశం అభివృద్ధి చెందిందని నినాదంతో సాగుతున్న రాజకీయ చదరంగంలో ఏది నిజం అనేది ప్రజలే నిర్ధారించుకోవాలనే సందేశంతో సాగిన నాటిక ఏది నిజం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గుదే తారక రామారావు, కొరటాల వంశీకృష్ణ, పెదవలి శ్రీనివాసరావు, రావి శ్రీనివాసరావు. మద్దినేని జయ రామకృష్ణ, పోపూరి శివ సుబ్బారావు, ఈశ్వర్ ప్రసాద్ , మండవ సాంబశివరావు, మండవ శ్రీనివాసరావు, పోపూరి హనుమంత రావు , పోపూరి సాంబశివరావు, రాయపాటి సీతయ్య, రావిపూడి బ్రహ్మయ్య, సింగ్ చంద్రశేఖర్ , దొడ్డ అప్పారావు, గుదే శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో వివాదం

- **ప్రాణ సంకటకంలో ఒక వ్యక్తి**
- **కత్తిపోట్లతో మరో వ్యక్తి ఆసుపత్రి పాలు**

విశాలాంధ్ర - వేమూరు : మద్యం మత్తులో జరిగిన వివాదం చిలికి చిలికి కత్తిపోట్లకు దారి తీసింది.ఈ సంఘటనలో ఒక వ్యక్తికి తలకు తీవ్ర గాయాలై గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో మృత్యుతో పోరాడుతున్నాడు.వివరాల్లోకెళ్తే మండల కేంద్రమైన వేమూరులో గురువారం రాత్రి పదిన్నర సమయంలో పోతర్లంక సుబ్రహ్మణ్యం (బుల్లబ్బాయి) అద్దేపల్లి జాన్ వెస్లీ కలిసి మద్యం తాగుతూ వివాదపడ్డారు.ఈ వివాదం చిలికి చిలికి గాలి వానగా మరి బుల్లబ్బాయి జాన్ వెస్లీపై కత్తితో దాడి చేయగా ఇదే సమయంలో అక్కడే మద్యం తాగుతున్న జాన్ వెస్లీ సోదరుడు,అద్దేపల్లి ప్రవచన్, గొనుగుంట్ల డేవిడ్‌లు కత్తితో దాడి చేస్తావా అంటూ దాడి చేసిన బుల్లబ్బాయిని రాళ్లతో తలపై తీవ్రంగా గాయపరచగా చెవిపై భాగంలో తీవ్ర గాయమై ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లాడు.వెంటనే బంధువులు గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు,అదేవిధంగా కత్తిపోట్ల గురైన జాన్ వెస్లీ తెనాలి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నట్లు వేమురు పోలీసులు తెలియజేశారు.ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వేమూరు ఎస్సై రవికృష్ణ తెలియజేశారు.

నేడు మెగా జాబ్ ఫెయిర్

విశాలాంధ్ర - మార్టూరు : నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఎమ్మెల్యే ఏలూరి సారధ్యంలో గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ హెచ్ఆర్ కో కంపెనీ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఇసుక దర్శిలోని ఏలూరి క్యాంప్ కార్యాలయంలో టెక్ మహీంద్రా కంపెనీ జాబ్ ఫెయిర్ నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రోడ్డు ప్రమాదంపై కేసు నమోదు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : గుంటూరు నగరానికి చెందిన ఈపూరి శ్రీకాంత్ ఈనెల 14వ తేదీన చెరుకుపల్లి పని నిమిత్తం తన స్నేహితునితో కలిసి ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఆరుంబక గ్రామం వద్ద గుమగుమలు రెస్టారెంట్ ఎదురుగా ద్విచక్ర వాహనాన్ని నిర్లక్ష్యంగా నడుపుతున్న ఓ వ్యక్తి తమను ఢీకొట్టడంతో గాయపడ్డాడు. దీంతో చికిత్స నిమిత్తం తెనాలి వైద్యశాలకు వెళ్లి వైద్యం చేయించుకున్నామని దీనిపై పోలీస్ స్టేషన్లో సదరు వ్యక్తిపై ఫిర్యాదు చేసినట్లు ఎస్సై టి.అనిల్ కుమార్ తెలిపారు.

జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని కొత్త బస్టాండ్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాపట్ల డిపో మేనేజర్ బి.శ్రీమన్నారాయణ అధ్యక్షతన నిర్వహించారు.ముఖ్య అతిధులుగా బాపట్ల డి.పి.టి.ఓ ఎం. రవి కాంత్, ముఖ్య వక్తగా జిల్లా రవాణా శాఖాధికారి టికే పరంధామరెడ్డి హాజరైయ్యారు.ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖాధికారి పరంధామరెడ్డి మాట్లాడుతూ రహదారి భద్రత గురించి డ్రైవర్, కండక్టర్, మెకానిక్‌లను ఉద్దేశించి ప్రమాదాలు జరుగకుండా ఉండడానికి సూచనలు సలహాలు ఇచ్చారు. ఏ విధంగా డ్రైవింగ్ చేయాలో, వెహికల్ కండిషన్ ఏ విధంగా ఉండాలి కండక్టర్ వారికీ ఎలాంటి సహకారం అందించాలనే విషయాలు డ్రైవర్లకు తెలిపారు.ఎం.రవికాంత్ మాట్లడుతూ డ్రైవర్ అంటే ప్రయాణికులకు నమ్మకం, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఏకాగ్రతతో డ్రైవింగ్ చేయాలన్నారు. ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చి వారి మన్ననలను పొంది తద్వారా డిపోకు, సంస్థకు మంచి పేరు తీసుకురావాలన్నారు. డిపో మేనేజర్ మాట్లాడుతూ డ్రైవర్స్ అందరూ ఆరోగ్యం జాగ్రత్తగా చూచుకోవాలని, సర్వీస్ చేయునప్పుడు ఏకాగ్రత అవసరం అని మద్యపానం మానుకోవాలని సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేయరాదని తెలిపారు. డ్రైవర్ సోదరులకు ఫ్యామిలీ కౌన్సిలింగ్, మెడికల్ క్యాంపు, బ్లడ్ డొనేషన్ ప్రోగ్రాం రాబోయే రోజులలో నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిపో ఉద్యోగులు యూనియన్ నాయకులు ప్రయాణికులు పాల్గొన్నారు.